


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి



గురువారం 25 డిసెంబర్ 2025 5 పేజీలు


## గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు

# క్రియాశీలక పాత్ర పోషించాలి

- విధులు, బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలి
- అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
- సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి
- లాంగ్ స్టాండింగ్ లో ఉన్న వారికి స్థానచలనం కల్పించాలని అధికారులకు ఆదేశం
- పాల్గొన్న కలెక్టర్, సబ్ కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పల్లెల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి సూచించారు. బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ లో బుధవారం బోధన్ నియోజకవర్గ స్థాయి పంచాయతీ కార్యదర్శుల పనితీరు, విధులు, బాధ్యతల నిర్వహణపై సమీక్షా సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పల్లెల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత(మిగతా 2లో)



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

# చెక్కుల పంపిణీ...

- 668 మందికి రూ.6.68 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ పథకం కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడి, రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 668 మంది(మిగతా 2లో)





## కాంగ్రెస్ బలోపేతానికి

# కలిసి పనిచేయాలి

- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి
- నూతన సర్పంచ్లు, వార్డ్ మెంబర్లకు సన్మానం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్లు, వార్డ్ మెంబర్లను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సన్మానించారు. నగరంలోని కంటేశ్వర్ బైపాస్లో ఉన్న నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే భూపతి రెడ్డి గెలుపొందిన సర్పంచ్లు, వార్డ్ మెంబర్లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అలాగే జక్రాన్పల్లి, అర్గుల్ గ్రామాలకు చెందిన వార్డ్ మెంబర్లు, సిరికొండ మండలం రావుట్ల గ్రామ వార్డ్ మెంబర్లను కూడా ఎమ్మెల్యే సన్మానించారు. డిచ్పల్లి మండలం బర్దిపూర్కు చెందిన కొంతమంది టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ(మిగతా 2లో)


## గ్రామ అభివృద్ధిలో

# సర్పంచులదే ప్రధాన పాత్ర

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య బాన్సువాడ రూరల్**

గ్రామాల అభివృద్ధిలో గ్రామ సర్పంచులు, పాలకవర్గ సభ్యులదే ప్రధాన పాత్ర అని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సత్వరంగా సమకూర్చుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాన్సువాడ పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 137 గ్రామ పంచాయతీలకు గాను పోచారం బలపరిచిన అభ్యర్థుల్లో 111 స్థానాల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతో నమ్మకంతో మిమ్మల్ని సర్పంచులు, వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## అధికార పార్టీ ప్రలోభాలకు లొంగొద్దు,

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

- కెసిఆర్ చూపిన బాటలో నడవాలి
- మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య కామారెడ్డి టౌన్**

అధికార పార్టీ ప్రలోభాలకు లొంగి పార్టీలు మారవద్దని కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు కు కామరెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సూచించారు. నియోజకవర్గంలో పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లకు వెలమ ఫంక్షన్ హాల్ లో ఈరోజు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీలకు నయా పైసా మంజూరు చేయలేదని విమర్శించారు వచ్చే రెండు సంవత్సరాలు కూడా ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని విమర్శించారు కేంద్ర ప్రభుత్వమే పంచాయితీలకు నేరుగా నిధులు విడుదల చేస్తుందని దీనిని ఆపే దమ్ము ఎవరికి లేదని విమర్శించారు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని మిమ్మల్ని గెలిపించారని వాటిని వమ్ము చేయకుండా (మిగతా 2లో)



# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలక పాత్ర పోషించాలి

(మొదటి పేజి తరువాయి)

ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పల్లెల ప్రగతి కోసం పంచాయతీ కార్యదర్శులు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, గ్రామ పంచాయతీకి సరిపడా నిధులు సమకూర్చుకున్నప్పుడే ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. సుదీర్ఘ కాలం నుంచి పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్చి నెలాఖరు నాటికి అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నూటికి నూరు శాతం పన్ను వసూళ్లు జరగాలని అన్నారు. పన్ను వసూళ్లలో వెనుకబడి ఉన్న గ్రామ పంచాయతీల కార్యదర్శులకు నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని డీ.పీ.ఓ ను ఆదేశించారు. సుదీర్ఘ కాలం నుంచి ఒకేచోట విధులు నిర్వర్తిస్తున్న వారికి స్థాన చలనాలు కల్పిస్తూ, పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని సూచించారు. పనితీరు సక్రమంగా లేని వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని అన్నారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచించారు. ప్రతి పల్లెలో స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యదర్శులు పని చేయాలన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్యంగా వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మురుగు కాల్వలు క్రమం తప్పకుండా శుభ్రం చేయించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రతతో కూడిన ఆహ్లాదకర వాతావరణం నెలకొనేలా పచ్చదనాన్ని పెంపొందించాలని, ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ, అందరితో సమన్వయాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చొరవ చూపాలని, పల్లెల సమగ్ర అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా కార్యాచరణతో ముందుకెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. సకాలంలో అనుమతులు మంజూరు చేస్తూ, ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, సమీక్షా సమావేశానికి గైర్హాజర్ అయిన కార్యదర్శుల గురించి వాకబు చేశారు. ముందస్తు అనుమతి తీసుకోకుండా సమీక్షకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని డీపీఓ ను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు వంద శాతం పన్ను వసూళ్లు జరగాలని స్పష్టం చేశారు. పన్ను వసూళ్ల వివరాలను వెంటదివెంట ఆన్లైన్లో పొందుపర్చాలని అన్నారు. పన్ను వసూళ్ల ప్రగతిని తాను స్వయంగా సమీక్షిస్తానని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, బోధన్ డీఎల్పీఓ నాగరాజు, ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లాలో " అంబులెన్సులు " తనిఖీలు.

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో అంబులెన్స్ 108 తనిఖీలు నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగానే ముఖ్యంగా నవజాత శిశువు అంబులెన్సును ఆడిట్ నిర్వహించడం క్వాలిటీ ఆడిటర్ ఫకీర్దాస్ ఆధ్వర్యంలో అంబులెన్స్ ఆడిట్ నిర్వహించడం జరుగుతున్నది అంబులెన్స్ లో ప్రతి పరికరాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అత్యవసర సమయంలో కావలసిన ఆక్సిజన్ ఇతర వైద్యానికి సంబంధించిన సామాగ్రిని . మెడిసిన్సను. మరియు పైలట్ యొక్క లైన్స్ ను ఆడిట్ చేయడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో ఈఎంటి కృష్ణస్వామి. పైలెట్ విజయకుమార్ . శ్రవణ్ కుమార్. రాహుల్ . అస్లాం. మరియు జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి తో పాటు అంబులెన్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## క్రిస్మస్ శుభాకాంక్షలు : కలెక్టర్

**సూర్య ఇందూర్**



క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు జన్మించిన ఈ శుభ దినాన అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం నింపాలని, ఇంటింటా ఆనందపు కాంతులు వెల్లివిరియాలని, అన్ని రంగాలలో నిజామాబాద్ జిల్లా మరింత ప్రగతిని సాధించాలని అభిలషించారు.

## మేకలు గొర్లకు నట్టల నివారణ కార్యక్రమం

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమం చేపట్టాడం జరిగింది అని పశు వైద్య అధికారిని ఉజ్వల తెలిపారు, ఈ కార్యక్రమం లో నూతన గ్రామ సర్పంచ్ పోలేపల్లి హేమలత, ఉపసర్పంచ్ ఎంబరి నర్సయ్య పాల్గొన్నారు మండల పశు వైద్య అధికారిని డాక్టర్ ఉజ్వల గొర్రె కాపారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పని సరిగా జీవలకు నట్టల నివారణ మందులు వేసుకోవాలని సూచించారు, నట్టల నివారణ చేయడం వలన జీవాలు అధిక బరువును కలిగి ఉంటాయని త్వరగా ఏదకు వస్తాయని తెలిపారు, ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది, కారోబార్ కలిం పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వేములను కలిసి వన్నెల్ బి పాలక వర్గం

**సూర్య బాల్కొండ**



ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ని వేల్పూర్ లోని ఎమ్మెల్యే నివాసం లో మార్యదపూర్వకంగా కలిసిన ఇటీవల నూతనగా ఎన్నికైన బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామ సర్పంచ్ బక్కూరి వినోదా, ఉపసర్పంచ్ భూమేశ్వర్, పాలకవర్గం కలిశారు, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డీ అనంతరం వారిని శాలువాలతో సత్కరించరు.

## న్యూట్రిషన్ రైస్ మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రానికి సమీపంలో ఖానాపూర్ శివారులో కొనసాగుతున్న కేసీపీ న్యూట్రిషన్ రైస్ మిల్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ కెన్నెల్ రైస్ ను ఉత్పత్తి చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రతీ నెల రేషన్ దుకాణాల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రతీ నెల అందిస్తున్న సన్న బియ్యంలో పోషకాల కోసం ఈ పోర్టిఫైడ్ రైస్ ను మిళితం చేసి రేషన్ బియ్యం పంపిణీ చేస్తారు. ఈ నేపథ్యంలో పోర్టిఫైడ్ రైస్ ను నిబంధనలకు అనుగుణంగా పూర్తి నాణ్యతతో తయారు చేస్తున్నారా లేదా అని కలెక్టర్ నిశిత పరిశీలన జరిపారు. దీని తయారీ విధానాన్ని గమనించి, మిల్లు నిర్వాహకుడు కాపర్తి శ్రవణ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్నందున తగిన పరిమాణంలో పోషకాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.



## అయ్యప్ప ఆలయం కు 1,18, 000 వేల విరాళం..

**- బిజెపి నాయకుడు బండారి సాయిరాం గౌడ్...**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అయ్యప్ప ఆలయం లోని పడి మెట్టు కోసం 1,18,000ల విరాళాన్నిబిజెపి నాయకుడు అయ్యప్ప భక్తుడైన బండారి సాయిరాం గౌడ్ అందజేశారు. గతంలో నిర్వహించిన పూజలో ఒప్పుకున్న ప్రకారం ఈ విరాళాన్ని .చెక్కు రూపంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పద్మ శ్రీకాంత్ కు అందించారు... ఈ కార్యక్రమం లో గురుస్వామి చంద్రం స్వామి. ఆలయ పూజారి శ్రీనివాస స్వామి. నాగేష్ గురు స్వామి. మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ . యాదగిరి స్వామి సంతు స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

(మొదటి పేజి తరువాయి)

లబ్ధిదారులకు రూ.6,68,77,488/- విలువైన కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ,"పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కళ్యాణ లక్ష్మి %-% షాదీ ముబారక్ పథక లక్ష్యం. ప్రస్తుతం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందుతోంది. తులం బంగారం అందించడం ప్రస్తుతానికి మీకు సాధ్యపడదని నాకు తెలుసు" కనీసం డబ్బులు అయినా పెంచండి అని తెలిపారు.అయినప్పటికీ, పేదల సంక్షేమానికి అన్ని విధాలుగా సహకరిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల. లక్ష్మి నారాయణ, మాజీ కార్పొరేటర్లు, అధికారులు%=ఖూ% రాజేందర్, నార్త్ ఎమ్మార్వో విజయ్ కాంత్,సౌత్ ఎమ్మార్వో శ్రీధర్ సిబ్బంది, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికార పార్టీ ప్రలోభాలకు లొంగొద్దు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి.

(మొదటి పేజి తరువాయి)

ఆదర్శంగా నిలవాలని సూచించారు కేసీఆర్ చూపిన బాటలో నడిచి పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉండాలన్నారు వచ్చేది మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమేనని అప్పుడు గడిచిన రెండు సంవత్సరాల నిధులను విడుదల చేసి గ్రామాల రూపురేఖలను మార్చుడానికి పనిచేస్తామని భరోసా ఇచ్చారు అధికార పార్టీ ఏమైనా ఇబ్బందులు పెడితే జిల్లాలో లీగల్ టీం ను సంప్రదించాలని ఎలాంటి ఖర్చు లేకుండా పార్టీ అండగా ఉంటుందన్నారు కాంగ్రెస్ ఇచ్చినామీలను గాలికి గాలికి వదిలేసి కాలయాపన చేస్తున్నాను విమర్శించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచులను వాడు మెంబర్లను ఉపసర్పంచులను ఒక్కొక్కరిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాజీ ప్రేమ్ కుమార్ మాజీ జెడ్పిటిసిలు గోపి గౌడ్ రామ్ రెడ్డి, నల్లవెల్లి అశోక మండల పార్టీ అధ్యక్షులు బాలచంద్రన్ బాలచంద్రన్ రాజా గౌడ్ బలవంతరావు ప్రభాకర్ రెడ్డి పార్టీ అధికార ప్రతినిధి బలవంత్ర రావు నాయకులు బాలమణి నేరేడు శంకర్ ఆఫీస్ కృష్ణమూర్తి మాజీ కౌన్సిలర్ రవి యాదవ్ కృష్ణాజి రావు కాసర్ల స్వామి మల్లేష్ యాదవ్ పాత హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కలిసి పనిచేయాలి

(మొదటి పేజి తరువాయి)

గ్రామ ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత సర్పంచ్లు, వార్డ్ మెంబర్లపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు. ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు నిరుత్సాహపడకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరగా ఉండాలని సూచించారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## తిమ్మారెడ్డి,వెల్లుట్ల సర్పంచ్ లకు శాలువా తో ఘన సన్మానం

**- మాజీ జెడ్పిటిసి ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఊమ్మన్న గారి మనోహర్ రెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామ పంచాయతీకి ఎన్నికైన సర్పంచ్ బుజ్జన్న గారి అనసూయ గంగారెడ్డి నీ సాయిలు ను మాజీ జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో వెల్లుట్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుల కిష్టయ్య. గోలి వసంతం ,గంగా రెడ్డి నాయకులతో పాటు గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అత్యాచారయత్నం ఘటనలో దోషులందరినీ శిక్షించాలి

**- పూజ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయాలి - ఆసుపత్రిలో జరిగిన చికిత్సలపై సమగ్ర దర్యాప్తు జరపాలి**

**- సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డిమాండ్**

**సూర్య ఇందూర్**

జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి లో గల పూజ హాస్పిటల్ లో యువతిపై అత్యాచారయత్నం చేసిన దినేష్ అతని స్నేహితులను అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, పూజ హాస్పిటల్ లో జరిగిన చికిత్సలపై ఆస్పత్రి నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డి కార్యకలాపాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఏవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ నగరంలోని ఖలీల్ వాడిలో గల పూజ హాస్పిటల్ లో నర్స్ గా పనిచేస్తున్న యువతిపై ఈనెల 22న రాత్రి రోహిత్ అనే యువకుడు అత్యాచారయత్నం చేశాడన్నారు. రోహిత్ కు అతని స్నేహితులు దినేష్, హన్మండ్లు, వాచ్ మెన్ సహకరించార న్నారు. వీరందరూ ఆసుపత్రి నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డి అనుచరులన్నారు. అయితే రోహిత్ పై కేసు నమోదు చేసిన పోలీసులు అతనికి సహకరించిన వారిని కేసు నుంచి తప్పించా



రన్నారు. వెంటనే రోహిత్ అతని మిత్రులపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలన్నారు. పూజ హాస్పిటల్ నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి పై అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. గత కొన్ని నెలలుగా పూజ హాస్పిటల్ లో నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నారనే ప్రచారం ఉందన్నారు. బ్రూన హత్యలు సైతం జరిగాయని ఆరోపణలు ఉన్నాయన్నారు. గత ఐదారు నెలలుగా పూజ ఆసుపత్రిలో జరిగిన అన్ని శస్త్రచికిత్సలపై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు. తక్షణమే ఆసుపత్రిని సీజ్ చేసి, రికార్డులను స్వాధీనం చేసుకోవాలన్నారు. వైద్య విద్యను చదవకున్నా, కొద్దిమంది పార్ట్ టైం డాక్టర్లను పెట్టుకుని ఆస్పత్రులను నిర్వహిస్తున్న వారు యదేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్నారు. వీటన్నింటిపై జిల్లా వైద్యాధికారులు స్పెషల్ డ్రైవ్ చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేయా లన్నారు. పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేస్తున్న ఆసుపత్రి లో సైతం రక్షణ లేకపోవడం దారుణమన్నారు. పూజ హాస్పిటల్ లో నర్సుగా పనిచేస్తున్న యువతిపై అత్యాచారం చేసిన రోహిత్, అతనికి సహకరించిన మిత్రులను వెంటనే అరెస్టు చేయా లన్నారు. ఆడపిల్లలను గర్భంలోనే చిదిమేస్తున్న, భ్రూణ హత్యలను నివారించేలా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. భ్రూణహత్యలకు పాల్పడుతున్న పూజా హాస్పటల్ ను వెంటనే సీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా పీ.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.అనిల్ కుమార్, మాస్ లైన్ నగర నాయకులు విటల్, అమూల్య, బుజ్జినాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ,ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఆధ్వర్యంలో అమీర్ నగర్ పాలకవర్గానికి సన్మానం

**సూర్య కమ్మర్ పల్లి**




నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలం అమీర్ నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి బుధవారం కమ్మర్పల్లి మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తరపున శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా స్థానిక డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలకవర్గం చేత పూల మాల వేయించి, సర్పంచ్ ఊరే నీలవేణి దశరథ్, ఉపసర్పంచ్ మాలావత్ పద్మా శంకర్ లతో పాటు వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భ ంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు గుర్రం నరేష్ మాట్లాడుతూ,,, ఈరోజు అమీర్ నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గంలో అడుగుపెట్టారంటే కేవలం రిజర్వేషన్ స్థానంలో పోటీ చేసి గెలిచారు కాబట్టే ఈరోజు పాలకవర్గంలో భాగస్వాములు అయ్యారని గుర్తు చేశారు. రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించడం వల్లే అదే రిజర్వేషన్ల ప్రక్రియ ద్వారా ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడ్డట్టు పాలకవ ర్గానికి గుర్తు చేస్తూ, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ని కూడా పరిచయం చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాలేపు రాజేశ్వర్,మెరుగు నాగేశ్వర్,గుండోజి నవీన్,రాగి శ్రీశైలం, మాజీ సర్పంచ్ పుప్పాల గంగా ధర్,దశరథ్, మల్లేష్, దాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య , నాగిరెడ్డి పేట్**



యేసుక్రీస్తు చూపిన ప్రేమ ,దయ, కరుణ ,శాంతి సందేశం అందరికీ ఆదర్శమని ఆయన చూపిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని,స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులతో, కలిసి కేక్ కట్ చేశారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతే శీను, మన్మోహన్ రెడ్డి, క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం పడిగెల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలోకి భారీగా చేరికలు అయ్యారు. ఇందులో బిఆర్ఎస్ పార్టీ నుండి ఆంగు రవీందర్ యాదవ్, వెలుమల గంగాధర్, మల్లారెడ్డి, వెలుమల పెద్ద గంగాధర్, అల్లిపు వెంకటి, పల్లెపు శివలింగం, మల్లేష్ యాదవ్, ఆనంతు యాదవ్, గంగాధర్, ఎర్రం రాజేశ్వర్ ,మాదిగ రాజన్న, దుబ్బాక రాజు, గంగారం, సాదుల గంగారం ,లింగాల దేవన్న తదితరులు బిజెపి పార్టీలోకి చేరారు .వారికి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లికార్జునరెడ్డి ఆహ్వానించి వారికి బిజెపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భానుచందర్, శక్తి కేంద్ర ఇంచార్జ్ అంగు రమేష్, సామ గంగారెడ్డి, సురేష్, మోహన్, లింగారెడ్డి ,యాదవ సంఘం సభ్యులు భార్గవ్, సుమన్, అనంతరాజు, రాజలింగం, అశోక్, లు రవీందర్ కు మద్దతు తెలుపుతూ పార్టీలో చేరారు.

## 12వ వార్డు స్వచ్ఛత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా

**సూర్య కామారెడ్డి టౌన్**





బుధవారం రోజున కామారెడ్డి మున్సిపల్ పరిధి లోని 12th వార్డు లో గౌరవ మాజీ కౌన్సిలర్ శ్రీ కాసర్ల గోదావరి స్వామి గారు తన స్వంత డబ్బులతో 12వ వార్డును క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుతానని 20 రోజుల కార్యక్ర మంలో భాగంగా ప్రతిరోజు ఒక గల్లీని ఎంపిక చేసుకొని ఎలాంటి ప్రాబ్లం లేకుండా డ్రైనేజీ వ్యవస్థకావచ్చు మంచినీటి సమస్య కావచ్చు వీధిలైట్లు కావచ్చు కాలనీవాసులకు సమస్యలు లేకుండా తన సొంత డబ్బులతో పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, బుధవారం రోజున విద్యుత్ నగర్ కాలనీలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడం, మరియు పిచ్చి మొక్కలు తొలగించడం, మరియు రోడ్లను క్లీన్ చేయించడం ప్రారంభించడం జరిగినది, కావున స్వామి గారికి కాలనీ వాసులు రాజా గౌడ్ నరేష్ గంగ మోహన్ రాజ్ కుమార్ శేషరావు మరియు హరి హర సిండికేట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ పౌరసరఫరాల శాఖ అధికారి మధుమోహన్ ఆధ్వర్యంలో డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా త్రిక దిన సమర్థ వంతంగా కేసుల పరిష్కారం అనే అంశంపై ప్రసంగించారు ఈ సందర్భ ంగా వినియోగదారులు హక్కులు రక్షణ సాంకేతికత వినియోగం వాటి పర్యవసానాలు తీసుకోవాల్సిన బాధ్యతలు ఫిర్యాదులు పరిష్కారాలు మొద లైన అంశాలపై తెలియపరుస్తూ వినియోగదారుల హక్కుల చట్టం సమర్థ వంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. స్వచ్ఛంద వినియోగదారుల సంస్థల యొక్క సభ్యులు వినియోగ దారుల హక్కుల రక్షణ లో సాధించిన విజయాలు సమస్యలు పరిష్కార సూచనలు తదితర అంశాలపై ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డిసిఎస్ఓ వెంకటేశ్వరరావు డిఎం శ్రీకాంత్ జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి ఫుడ్ సేఫ్టీ అధికారులు పౌర సరఫరాల శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అంటేనే.....! గ్రామానికి మొదటి సేవకునిగా....!!

**-గ్రామానికి పెద్దదిక్కుగా సర్పంచ్ మరియు పాలకవర్గమే**

**- నేనున్నానంటూ ముందుండి నడవాల్సిన బాధ్యత సర్పంచ్ దే**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో చండీ మంత్రాలయంలో అన్నపూర్ణ హాలులో బుధవారం రోజున క్రెడా సభ్యులు గా ఉండి తమ గ్రామాలలో సర్పంచులుగా ,ఉప సర్పంచులుగా , వార్డు సభ్యులుగా..గెలిచినటువంటి నూతన ప్రజాప్రతినిధులను క్రెడా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

**నూతనంగా గెలుపొందిన వారు :**

సర్పంచులు రవితేజ గౌడ్ సంజీవరెడ్డి కృష్ణాజిల్లా నరేష్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ శ్రావణ్ గౌడ్, వార్డు సభ్యులు నరేష్ రెడ్డి శ్రీనివాస్ దశరథ్ నాయక్ బాలు నాయక్ ఎల్లారెడ్డి.ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గాన్ని సన్మానించినటువంటి క్రెడా అధ్యక్షులు నరస గౌడ్ కార్యదర్శి రామచంద్రనాయక్ కోశాధికారి రాజలింగం ఉపాధ్యక్షులు దేవదాస్ మాజీ అధ్యక్షులు గంజి సతీష్ బద్దం రాజు దశరథ్ రెడ్డి శంకర్ గౌడ్ మాజీ ఉపాధ్యక్షులు దేవసేన పటేల్ ప్రేమ్ నాయక్ కార్యవర్గ సభ్యులు రాజకుమార్, రామ్ రెడ్డి లచ్చిరెడ్డి ,రాధా కిషన్ రెడ్డి సున్నం శ్రీనివాస్ లింగం యాదవ్ మచ్చ రాజయ్య, బాలకిషన్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్గా భాధ్యతలు చేపట్టిన జ్యోతి ప్రకాష్

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామ సర్పంచ్ గా బోనేకర్ జ్యోతి ప్రకాష్ పదవి భాధ్యతలు స్వీకరించారు. బుదవారం ప్రమాణస్వీకార మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గజమాలతో సర్పంచ్ భూనేకర్ జ్యోతి ప్రకాష్ దంపతులను, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్గా బోనేకర్ జ్యోతి, ఉపసర్పంచ్గా పండరి గౌడ్,వార్డ్ సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు.కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్ భోనేకర్ జ్యోతి ప్రకాష్ కు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి ఘనంగాసన్మానిం చారు.ఈసందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడు తూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా ఎల్లవేళలా గ్రామ ప్రజలకు అందు బాటులో ఉంటానన్నారు. ప్రజా శ్రేయసే ధ్యేయంగా ముందుకు సాగుతాను అన్నారు.గ్రామాభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల కోసం పోలీసుల పటిష్టమైన చర్యలు

## - నేర రహిత జిల్లాగా కృషి - వార్షిక నివేదిక వెల్లడించిన ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

శాంతి భద్రతల కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. నేర రహిత జిల్లాగా కామారెడ్డి ని తీర్చిదిద్దడంతో పాటు శాంతి భద్రతల కోసం పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బుదవారం ఎస్పీ రాజేష్ చంద్ర 2024-2025కు సంబందించి వార్షిక నివేదికను వివరించారు. కాగా పోలీసు కేసులు, పరిష్కారం, నేరాలు నియంత్రణ కు చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. కాగా (698) ఆస్తి సంబంధిత నేరాలు, (34) హత్యలు, (43)కిడ్నాప్, (67 ) రేప్ కేసులు, (470) రోడ్డు ప్రమాద కేసులు (1315), (550) స్పెషల్ లోకల్ చట్టాల కేసులు కాగా (492) మిస్సింగ్ కేసులు ఉన్నట్లు తెలిపారు. 2024 - 2025 హత్యలు 37 34 ఈ సంవత్సరము హత్య కేసులలో తగ్గుదల ఉంసన్నారు. 34 హత్యలలో (12) కుటుంబ తగాదాలు, (10)వివాహేతర సంబందాలు, (04) ఆస్తి తగాదాలు, (01) భూ తగాదా, (7) అకస్మాత్తు సంఘటన వలన జరిగినవి. ఈ 34 హత్యకేసులు అన్నింటిలో కూడా నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది. అదేవిదముగా నేరస్తులకు తొందరలోనే శిక్షలుపడే విదముగా అన్ని రకముల చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు.పై ఆస్తి సంబందిత నేరాలలో తగ్గుదలతో పాటు 47% కేసులను ఛేదించి నేరస్తులను అరెస్ట్ చేసి 40% సొత్తు ఇప్పటికే స్వాదీనం చేసుకొని బాధితులకు అంధించడం జరిగింది. నేరస్తుల అందరిపై తగిన ఆధారాలతో కోర్ట్ లో చార్జ్ షీట్ వేయనైనది. వారికి శిక్ష పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళా సంబంధిత నేరాలు 2024 2025 622 585 మహిళా సంబంధిత నేరాలలో తగ్గుదల కలదు. (16)హత్యలు,( 2) వరకట్న మరణాలు, (67)రేప్ కేసులు,(02)గృహ హింస వలన ఆత్మహత్యలు,(247) గృహ హింస, ( 109)లైంగిక వేధింపులు (40) కిడ్నాప్ కేసులు కలవు. డీ ఎస్పీ కార్యాలయాల యందు కౌన్సిలింగ్ కూడా నిర్వహించడం జరిగి సమస్యలు పరిష్కరించే విధముగా ప్రయత్నిస్తున్నాము. షీ టీమ్స్ ప్రతి సబ్ డివిజన్ లో చురుకుగా పనిచేస్తూ వెంటనే స్పందిస్తూన్నాయి. ఈ సంవత్సరములో 1712 అవగాహణ కార్యక్రమాలు, 3353 హాట్ స్పాట్ లను విసిట్ చేయడం జరిగినది. 76 కేసులు చేయడం జరిగినది. స్కూల్ ల యందు చేసిన అవగాహణ కార్యక్రమాల వలన రామరెడ్డి ,నాగిరెడ్డపేట్, లింగంపేట్, భిక్నూర్, గాంధారి, నిజాంసాగర్, నస్రుల్లబాద్ , స్కూల్ ఉపాద్యాయులపై కేసులు చేయడం జరిగినవి. రోడ్డు ప్రమాద కేసులు నేరము 2024 2025 మరణాలు 262 200 గాయపడినవి 263 242 525 442 రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గింపు.జిల్లాలో రోడ్డుప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గత సంవత్సరంతో పోల్చితే గణనీయంగా తగ్గిందని తెలిపారు. 2024లో 525 రోడ్డు ప్రమాదాలు జరుగగా 2025 లో 442 కి తగ్గించగలిగాము. ముఖ్యముగా మరణాల కేసులు 262 నుండి 200 కి ఇందులో గత సం.లో 275 మండి మరణించగా ఈ సంవత్సరం 211 మంది మరణించారు. మరణాలలో కూడా 24% తగ్గుదల ఉన్నది. ఇది చాలా శుభసూచకముగా చెప్పవచ్చున్నారు. ఈ గణాంకాలు రోడ్డు ప్రమాదాలను తగ్గించి వెలకట్టలేని విలువైన ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశముతో ప్రతీరోజు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లైసెన్స్ లేని వారిని, అతివేగంగా ప్రయానించు వారిని గుర్తించి చలానాలు వేయడం, హాట్ స్పాట్స్ వద్ద ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల సాధ్యమయ్యాయని జిల్లా ఎస్పీ తెలిపారు. కేసులలో (45) జాతీయ రహదారి-44 పై, (15) జాతీయ రహదారి-161 పై, (17) జాతీయ రహదారి-765-D పై, (25) -11 పై, (50) మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్డులపై, 42 ఇతర రోడ్డు పై జరిగినవి.

**(సైబర్ నేరాలు) 2024 2025**

ప్రతి నెల మొదటి బుదవారము నాడున జిల్లా లోని అన్ని పోలీసు స్టేషన్ ల యందు 586 సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం లోక్ అదాలత్ ద్వారా మన జిల్లాలో సైబర్ నేరస్తుల మోసాలకు గురి అయిన బాదితుల వెల కట్టలేని విలువైన రూ. 1,07,31,518 /- బాదితులు తిరిగి పొందే విధముగా కోర్ట్ ద్వారా వివిద బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారి చేయడం జరింది.

**ఎన్ డీపిస్ నేరాలు 2024 2025**

ఈ సంవత్సరము (23 ) ఎన్ డీ పీఎస్, గంజాయి నిషేదిత మత్తు పదార్ధాలు కలిగిఉన్న, అమ్మిన, రవాణా, వ్యాపారం చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.సుమారు రూ.8,59,750విలువ గల (6.67) కిలోల గంజాయి/నిషేదిత మత్తు పదార్థాలు, 43 గంజాయిమొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు నిందుతులకు (12) కేసులలో జీవితఖైదీ శిక్షలు,(02) కేసులలో 20 సం,, లోపు శిక్షలు, (01)కేసులో 10 సం,, లోపు శిక్షలు,(03) కేసులలో 7 సం,, లోపు శిక్షలు,(03) కేసులలో 5 సం,, లోపు శిక్షలు పడినవి. ఇలా నేరాలుచేసిన వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాడమే కాకుండా కచ్చితముగా శిక్షలు పడే విదముగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిపూర్ణంగా వాడుకోవడ ములో జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. సాంకేతిక ఫింగర్ ప్రింట్ నిపుణులు 230 కేసులలో సంధర్శించగ, 36 కేసులు ఛేదన చేయడం జరిగింది. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా 74,881 అనుమనితులను చెక్ చేయగా 281 మంది నేరస్తులను గుర్తించడం జరిగింది.. కామారెడ్డి జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ పోయిన లేదా దోపిడీకి గురైన బాధితులకు సత్వర న్యాయం అందిస్తున్నారు. ఈ ఏడాది సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 1,722 మొబైల్ ఫోన్లు (సుమారు 2.75 కోట్ల విలువ) రికవరీ చేసి బాధితులకు అందజే శారు. సీఈఐఆర్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మొత్తం 4,169 ఫోన్లు (సుమారు ?6.67 కోట్ల విలువ) తిరిగి పొందినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, సిమ్ మరియు ఐఎంఈఐ బ్లాక్ చేయాలని ప్రజలకు సూచించారు. డయల్-100. ఈ సంవత్సరము లోమొత్తం 41745 డయల్-100 కాల్స్ రాగా, వీటిలో 253 కేసులు నమోదు చేయగా మిగితావి వివిద విధాలుగా అటెండ్ చేయడం జరిగినది. అదేవిధముగా డయల్-100 నుండి సమాచారం అందిన వెంటనే అతి తక్కువ సమయములోనే బాధితులవద్దకు బ్ల్యూకోల్ట్, పెట్రోలింగ్ సిబ్బంది చేరుకునేల ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరము జనవరి నుంచి జులై 31 వరకు 18 సం. లోపు బాల కార్మికులుగా పనిచేస్తున్న (108) మందిని గుర్తించి వారి తల్లి తండ్రులకు అప్పగించి తిరిగి వారిని బడిలో చేర్పించడం జరిగినది.14 కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. ఆపరేషన్ కవాచ్ తో కామారెడ్డి జిల్లాలో ఆపరేషన్ కవాచ్ నేరాల నివారణ, ప్రజల భద్రత పెంచే లక్ష్యంతో శక్తివంతంగా కొనసాగుతోంది. రాత్రి వేళల్లో భద్రతకు కవచంగా 16 చెక్పోస్టులు అచంచలంగా నిలిచాయని వివరించారు. ప్రతి వాహనం, ప్రతి కదలికుచట్ట పరిరక్షణలో క్రమబద్ధంగా తనిఖీ చేయబడుతుంది. మత్తులో డ్రైవింగ్, అక్రమ రవాణా, నేరస్తుల కదలికలపై ఉక్కుపాదం మోపడం జరిగింది. దీని ద్వారా నేరస్తులకు భయం, సాధారణ ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. అంతర్రాష్ట్ర ముఠాల కదలికలకు గట్టి బ్రేక్ పడింది. రాత్రి నిశ్శబ్దం ఇప్పుడు భద్రతగా మారింది. ప్రజల రక్షణే లక్ష్యంగా, జిల్లా పోలీస్ బృందం అప్రమత్తంగా ముందుకు సాగుతోంది. ఈ ఐదు నెలల కాలంలో, మొత్తం 97,822 వాహనాలు 26,636 మంది అనుమానితులను/వ్యక్తులను తనిఖీ చేశారు, డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 1,041 కేసుల నమోదు, 64 మంది అనుమానితులను గుర్తించారు. నంబర్ ప్లేట్లు లేని 43 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇది ట్రాఫిక్ క్రమశిక్షణను మెరుగుపరచడానికి మరియు రాత్రి ప్రమాదాలను తగ్గించడానికి దోహదపడింది. రెండు గంజాయి కేసులు, నాలుగు ఇసుక ట్రాక్టర్లు, రెండు అక్రమ పశువుల రవాణా వాహనాలు, ఏడు దొంగిలించబడిన బైక్ నేరస్థులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం, ఒక దొంగిలించబడిన ఆటో, మరియు అక్రమ పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్న ఒక డీసీఎం వాహనం వంటి ముఖ్యమైన స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, అమలు చర్యల సమయంలో 17.5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం కిడ్స్ విత్ ఖాకీ"ను ప్రారంభించడం జరిగినిది. సుమారు 160 మంది విద్యార్థులు పాల్గొని, నిజాంసాగర్ చౌరస్తా వద్ద రోడ్డు భద్రతా స్కిట్ మరియు ట్రాఫిక్, సైబర్, ఫింగర్ ప్రింట్ విభాగాల ప్రత్యక్ష అవగాహన పొందారు. కార్యక్రమం ద్వారా పిల్లల్లో సురక్షిత ప్రవర్తన, రోడ్డు భద్రత నియమాలు, చట్ట పరిజ్ఞానం పోలీస్, ప్రజల మధ్య అవగాహన పెంపొందించబడింది. విద్యార్థులు స్కూల్లో తోటి



విద్యార్థులకు నేర్పించి భద్రతతో కూడిన కామారెడ్డి దిశగా అడుగులు వేయడం జరిగిందని తెలిపారు. వినాయక చవితి రోజున కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురిసి పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే స్పందించిన పోలీస్ శాఖ సహాయక చర్యలు చేపట్టి 1251 మందిని రక్షించి, 2478 మందిని సురక్షిత ప్రాంతాలు/రిలీఫ్ క్యాంపులకు తరలించడం జరిగినది. భారీ వర్షాల కారణంగా ఎన్హెచ్-44 దెబ్బతిని తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అన్ని జాగ్రత్తలు, చర్యలు తీసుకొని వాహనాలను సురక్షిత, క్రమబద్ధమైన రాకపోకలను జరిపించడం జరిగింది.

**అంతరాష్ట్ర గ్యాంగ్ ల పట్టివేత**

నకిలీ కరెన్సీ రాకెట్ కామారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర నకిలీ కరెన్సీ రాకెట్ను ఛేదిస్తూ దేశవ్యాప్తంగా విస్తరించిన ముఠాపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు (08) రాష్ట్రలలో మొత్తం 13 మందిని అరెస్ట్ చేసి, వారిలో 8 మందిపై పీడీ యాక్ట్ అమలు చేయడంతో పాటు భారీగా నకిలీ కరెన్సీ, నగదు మరియు నేరానికి ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులు సోషల్ మీడియా వేదికగా అమాయకులను మోసం చేస్తూ తక్కువ సమయములో ఎక్కువ మొత్తములో సంపాదించాలనే దురుద్దేశంతో ఈ నేరాలకు పాల్ప డ్డట్లు దర్యాప్తులో తేలింది. నకిలీ కరెన్సీ వంటి ఆర్థిక నేరాలపై కామారెడ్డి పోలీసులు ఉక్కుపాదంతో చర్యలు కొనసాగిస్తారని జిల్లా పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

**పార్ధి గ్యాంగ్-1** దేవన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మొత్తం (09) రాబరీ కేసులను సమగ్రంగా దర్యాప్తు చేసి మొత్తం (07) మంది నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది. వారిలో తరచూ నేరాలకు పాల్పడుతున్న సమాజములో భయం నెలకొలపుతున్న (04) గురిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరిగింది. అదేవిధముగా వారిపై నిరంతర నిఘా ఉంచడం నిమిత్తం గ్యాంగ్ ఫైల్ను ఓపెన్ చేయడం జరిగింది.

**పార్ధి గ్యాంగ్-2** గత కొంత కాలంగా జాతీయ రహదారు లపై ఆగిఉన్న వాహనదారులపై దాడులు చేసి దారి దోపిడీలు, అలాగే గ్రామాల్లో ఇండ్ల దోపిడీలకు పాల్పడుతున్న "పార్ధీ అంతర్రాష్ట్ర దారి దోపిడి ముఠాకు" చెందిన నలుగురు నిందితులను గాంధారి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. నిందితుల వద్ద నుంచి బంగారం, వెండి ఆభరణాలు, కత్తులు, ఇనుప రాడ్డు, పానలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కూడా నిరంతర నిఘా ఉంచడం నిమిత్తం గ్యాంగ్ ఫైల్ను ఓపెన్ చేయడం జరిగింది.

**కంజర్ భట్ గ్యాంగ్ :**

భిక్నూర్ మండలం అంతంపల్లి మరియు తలమడ్ల గ్రామ శివార్లలో రాబరీ, దొంగతనాలకు పాల్పడిన కంజర్ భట్ అంతర్రాష్ట్ర దొంగల ముఠాలోని ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. నిందితుల నుంచి సుమారు 15.45 లక్షల విలువైన దొంగిలించిన ఆస్తి, వాహనాలు మరియు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

**గడ్డపార గ్యాంగ్ :** గత 5-6 నెలలుగా తాడ్వాయి, గాంధారి, లింగంపేట్, రాజంపేట్, బాన్సువాడ పరిధిలో ఇళ్లలా దోపిడీ చేసి ప్రజల భద్రతను భంగం చేసేన "గడ్డపార గ్యాంగ్" ఐదుగురు సభ్యులను చాకచక్యంగా అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారని తెలిపారు. గ్యాంగ్సోషల్ మీడియా యాప్ల ద్వారా అమాయకులను మోసపూరితంగా బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేయగా వీరు కామారెడ్డి, సిద్ధిపేట, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో తొమ్మిది నేరాలు చేశారు వారి వద్ద రూ. 96,350 నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. రానున్న సంవత్సరములో నేరాలు తగ్గే విధముగా ప్రజలందరికీ పూర్తి శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని అంధించే విధముగా అవసరమయ్యే అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ముందస్తు జాగ్రత్తలను ప్రజలకు ఎప్పటికప్పుడు మీడియా సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలియచేయడం జరుగుతుందని వివరించారు. మీడియా సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి కామారెడ్డి ఎస్పీ చైతన్య రెడ్డి ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి పాల్గొన్నారు.

---

## పెద్దపులి బాధితుడికి నష్టపరిహారం అందజేత

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లరెడ్డి గ్రామ శివారులో ఇటీవల గ్రామానికి చెందిన రామచంద్రంకు సంబంధించిన దూడను పెద్దపులి దాడి చేసి చంపిన ఘటనలో బాధిత కుటుంబ సభ్యులకు ఫారెస్ట్ అధికారులు బుధవారం నష్టపరిహారాన్ని అందజేశారు. రామచంద్రంకు 50 వేల పరిహారాన్ని ఎఫ్ డి ఏ రామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి నరేష్,




ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సయ్యద్ బాబా, బీట్ ఆఫీసర్ దీపిక, సురేష్, గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## స్కూల్ కు లక్షల విలువైన బెంచీలు అందజేత

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం సిర్పూర్ జెడ్పిఎచ్ఎస్ కు లయన్స్ క్లబ్ ఇంటర్నెషనల్, లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి 320డీ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో రూ. 1.05 లక్షల విలువైన 30 బెంచీలు అందజేశారు. కార్యక్రమం లో క్లబ్ ప్రతినిధి అమర్నాథ్, ప్రధానోపాధ్యాయుడు సత్య నారాయణ, సర్పంచ్ బీ. గౌతమి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాము, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ లో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

విగ్రహాల పార్క్, వినాయక్ నగర్, హనుమాన్ జంక్షన్లో జరిగిన సావిత్రిబాయి పూలే విగ్రహా విష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఈ రోజు మనం ఒక మహిళను మాత్రమే స్మరించుకునే రోజు కాదు, మహిళలందరికీ దారి చూపిన మహోన్నత వ్యక్తిత్వాన్ని గుర్తు చేసుకునే రోజు. ఆమె మహాత్మా సావిత్రిబాయి పూలే అవమానాలు ఎదురైనా, రాళ్లు పడ్డా, ఆమె చేతిలోని పుస్తకం మాత్రం కింద పడలేదు. ఎందుకంటే ఆ పుస్తకమే లక్షల మంది ఆడపిల్లల భవిష్యత్తు.



మహిళకు స్వరం లేని కాలంలో 'ఆడపిల్ల కూడా చదవాలి' అని ధైర్యంగా చెప్పిన మొదటి మహిళ ఆమె. ఈ రోజు మన కుమార్తెలు చదువుకుంటు న్నారంటే, ధైర్యంగా మాట్లాడుతున్నారంటే, తలెత్తుకుని నడుస్తున్నారంటే ు దానికి మూలం సావిత్రిబాయి త్యాగమే. ఆమె మనకు చెప్పింది ఒక్కటే ు విద్యతో ఎదురు నిలబడండి, మౌనంగా ఉండకండి. సావిత్రిబాయి పూలే మార్గంలో నడుస్తూ మన కుమార్తెలకు వెలుగు చూపాలి, సమానత్వంతో కూడిన భవిష్యత్తును కలిసి నిర్మించాలి" అని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని నిలబెట్టుకోవా లని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న మా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ నేత అని పేర్కొంటూ, బీసీ వర్గాల హక్కుల పరిరక్షణకు బీజేపీ పార్టీ పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరాల. సుధాకర్, నరాల. రత్నకర్, ఊర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనంత్ రాజారెడ్డి, ఆకుల లలిత, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన కాకతీయ విద్యాసంస్థల అకాడమిక్ మహోత్సవం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

శ్రీనివాస రామానుజన్ జయంతి మరియు మాండవ వెంకటసుబ్బారావు తొలి కాకతీయ విద్యాసంస్థల ప్రెసిడెంట్ స్మారకంగా కాకతీయ ఒలింపియాడ్ స్కూల్స్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన అకాడమిక్ మహోత్స వం ఈరోజు ఘనంగా ముగిసింది. విద్యార్థుల సర్వతోముఖ వికాసాన్ని లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణాన్ని ఉత్సా హం మరియు ఉల్లాసంతో నింపింది. అకాడమిక్ మహోత్సవంలో భాగంగా స్పెల్లథాన్, టేడ్–కాకతీయ, క్విజ్థాన్, మ్యాథ్రత్న, అకాడమిక్ గేమ్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ముగింపు




కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్లు రజనీకాంత్, రామోజీ రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చదువుపై ఆసక్తిని పెంపొందించడంలో ఇలాంటి అకాడమిక్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగక రమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామోజీ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుతమైన ప్రదర్శన చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలలో విజయం సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు మరియు వ్యక్తిగత మెడల్స్ అందజే శారు. ఈ కార్యక్రమాన్ని మూడు రోజు లుగా ఇంత ఘనంగా విజయవంతం చేయడం లో సహకరిం చిన మీడియా మిత్రులకు, మా కాకతీయ విద్యార్థుల తల్లిదండ్రులకు, అకాడమిక్ మరియు నాన్–అకాడమిక్ బృందాన్ని డైరెక్టర్లు అభినం దించారు. ఇందుకు కృషి చేసిన లెక్చరర్లు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల అకాడమిక్, నాన్–అకాడమిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్: తెలంగాణ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల కార్యక్రమం నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడి, న్యూ అంబేద్కర్ భవన్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సేవ భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. యేసుక్రీ స్తు బోధించిన మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు. సమాజంలో అన్ని మతాల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని మతాలను సమానంగా గౌరవి ంచాలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సామాజికంగా బలమిస్తాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగం

**- సోమర్యగాడి తండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ**

**-ఎల్లారెడ్డి ఎంపీడీవో తాహీరా బేగం ఎంపిఓ ప్రకాష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి,మండలంలోని సోమర్యా గడి తండా ,గ్రామాలలో ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామ సర్పం చ గణేష్, ఎంపీ ఓ ప్రకాష్ పంచాయతీ సెక్రెటరీ లు కలిసి బుధవారం పలువురు లబ్ధిదారు లకు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా, గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డి మండల ఎంపీడీవో, తహెరా బేగం, ఎంపీఓ ప్రకాష్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , మరియు పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీలేకుండాచేయడమేమోడీప్రభుత్వంకుట్ర

**సూర్యరెంజల్**

ఉపాధిహామీపనిలేకుండాచేయడమేమోడీప్రభుత్వంయొక్కకుట్రనిఅఖిలభారతఐక్యరైతుసంఘంరాష్ట్రకమిటీసభ్యుడునడిపినాగన్నమరియుఅఖిలభారతప్రగతిశీలవ్యవసాయకార్మికసంఘంరాష్ట్రనాయకులుపార్వతీరాజేశ్వర్లునాయకులుఖండించారు. మంగళవారంరెంజల్మండలంలోని బోర్గంగ్రామం లోసమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ... ఉపాధిహామీలేకుండా చేయడమేలక్ష్యంగా నరేందర్మోడీప్రభుత్వంకుట్రచేస్తుందన్నారు. గ్రామీణ ప్రజలకుకల్పించిన హక్కులనునాశనంచేయాలని చూస్తుందన్నారు. మార్చి వికాసిత్భారత్గ్రామీణఉపాధిహామీవిబిజిఆర్ఏఎంజిగాస్థాపించడంద్వారా 100 వైఖరిస్పష్టంగాబయటపడింది 2005 గ్రామీణఉపాధిపథకం పార్లమెంట్లోఏకగ్రీవంఆమోదించబడిందిఆసమయములోబిజెపికూడాఈచట్టాన్నిమద్దతు ఇచ్చిందిఈచట్టాన్నిమార్చడంద్వారాగ్రామీణపేదలకుఉన్నపనిచేసేహక్కుమరియుఆహారహక్కులనుమోడీప్రభుత్వందూరంచేయాలనిచూస్తుందిఈకొత్తచట్టంగ్రామీణధనికులకుప్రయోజనాలుకోసమేరూపొందించబడిందిగ్రామీణప్రజలకోసమేరూపొందించబడిందికేంద్రప్రభుత్వంతననియంత్రణనుపెంచుతూరాష్ట్రాలపై అదనపుభారంమోపుతుందిరాష్ట్రాలవాటనుగతంలోఉన్న 10 శాతంనుంచి 40 శాతానికిపెంచికేంద్రంవాటాను 90% నుంచి 60 శాతానికితగ్గించింది ఈపాషిత్తాడినిఎదుర్కొనిఓడించడానికిదేశవ్యాప్తంగాకార్మికవర్గంరైతాంగంగ్రామీణపేదలుమహిళలుపెద్దఎత్తునపోరాటంలోకలిసిరావాలనిసిపిఐఎంఎల్మాస్లైన్ప్రజాపందరెంజల్మండల్కమిటీతరపునడిమాండ్చేశారు. ఈసమావేశంలోఓడ్డెన్న, పోశెట్టి, అమీర్, పోశెట్టి, సబరుద్దీన్, మీర్జా, గోపాల్తదితరులుఉన్నారు.

# గుంతల పూడ్చి వేతకు ప్రత్యేక చర్యలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామంలో రోడ్లపై ఉన్న గుంతల పూడ్చివేతకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని,గ్రామ సర్పంచ్ పాలమాకుల జ్యోతి సంతోష్ గౌడ్ చెప్పారు. బుధవారం గ్రామంలోని సిమెంట్ రోడ్లపై మురికి కాలువల వద్ద ఏర్పడిన గుంతలను పరిశీలించారు. అనంతరం మురికి కాలువల వద్ద ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పంచాయతీరాజ్ అధికారులకు ఆమె సమాచారం అందించారు. వెంటనే సిబ్బంది గ్రామానికి వచ్చి కొలతలు వేసి మరమ్మత్తు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. ఆమె వెంట ఉప సర్పంచ్ దశరథం, వార్డు సభ్యులు రవీందర్ గౌడ్,మోహన్ రెడ్డి, అమృత, పంచాయతీరాజ్ శాఖ సూపర్వైజర్ కిరణ్ కుమార్ గౌడ్ ఉన్నారు.

# దుకాణాల బహిరంగ వేలం

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలలోని చుక్కాపూ ర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జిల్లా సహాయ కమిషనర్ కార్యాలయ పర్యవేక్షకులు సుమన్ సమక్షంలో ఒక సంవత్సరకాలానికి వివిధ దుకాణాల బహిరంగ వేలం నిర్వహించారు. కొబ్బరికాయల దుకాణం కే. కృష్ణ (యాదాద్రి భువనగిరి జిల్లా) రూ. 5.25 లక్షలకు కిరాణం%–%పూజా సామగ్రి దుకాణం రూ. 3.55 లక్షలకు దగ్గించుకున్నాడు . హెూటల్ దుకాణం చుక్కాపూర్ వాసి కర్రోల్ల శేఖర్ రూ. 4 లక్షలకు దక్కించుకున్నారు. ఆలయ ఈవో ప్రభురాం చంద్రం, ఆలయ సిబ్బంది అర్చకులు. వ్యాపారులు, పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీ

**- వ్యక్తికి తీవ్ర గాయాలు**

**సూర్య , నాగిరెడ్డి పేట్**




ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం ఉదయం మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద చోటుచేసుకున్నది. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, స్థానికులు, కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మెల్లకుంట తండకు చెందిన మూడ బిచ్చు,(50) అతని భార్య మోతికి, తమ బంధువుల అంత్యక్రియల నిమిత్తం ద్విచక్ర వాహనంపై మెదక్ కు బయలుదేరాగా. మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద మెదక్ వైపు నుంచి బోధన్ వెళుతున్నటువంటి సూపర్ లగ్జరీ బస్సు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్పై వెళ్తున్న మూడ బిచ్చు, తలకు తీవ్ర గాయాలు కాగా అతని భార్య మోతికి, గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మూడ బిచ్చు, పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి హైదరాబాద్ కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రైలు కిందపడి వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



రైల్వే పరిధిలోని అక్కన్నపేట్ రైల్వే గేట్ సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందినట్లు, రైల్వే ఎస్సై లింబాద్రి తెలిపారు. మృతుడు తెల్లని జంజి రం మరియు తెల్లని ఫుల్ హ్యాండ్ షర్ట్ &బ్లాక్ కలర్ పాయింట్ వేసుకున్నాడని, మృతుని వయసు 55 సంవత్సరాలు ఉంటు ందని, సం బంధిత వ్యక్తులు ఎవరైనా ఉంటే స్థానిక రైల్వే పోలీస్ లను సంప్రదించా లని, శవాన్ని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు రైల్వే ఎస్సై లింబాద్రి తెలిపారు.